క్లుప్తంగా

ఘనంగా అటుకుల బతుకమ్మ



గీసుకొండ : మండలంలోని కొమ్మాలలో సర్పంచ్ వీరాటి కవిత రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం అటుకుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి జ్యోతి ముఖ్యఅతిథిగా పాల్గొని సందడి చేశారు. గ్రామానికి చెందిన మహిళలు పూలతో బతుకమ్మలను పేర్చి కోలాటం ఆడుతూ పాటలు పాడారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



ఖానాపురం : ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, ఎంపీపీ ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో మండలంలోని చిలుకమ్మనగర్‌లో పలు పార్టీలకు చెందిన యువత బీఆర్ఎస్‌లో ఆదివారం చేరారు. ఈ సందర్భంగా వారంతా నర్సంపేట బీఆర్ఎస్ అభ్యర్థి పెద్ది సుదర్శన్‌రెడ్డికి మద్దతు ప్రకటించారు. సుదర్శన్‌రెడ్డి గెలుపు కోసం సహకరిస్తామని తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య, యూత్ కన్వీనర్ రాణాప్రతాప్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో పలువురు..



సంగెం : మండలంలోని వీఆర్ఎన్ తండాకు చెందిన గుగులోత్ సారయ్య, అనిల్, కిరణ్, కోబ్ల, ఈర్యా, సుమన్, లచ్చయ వీరమ్మ, లక్ష్మి, శాంతి, పార్వతి, మౌనిక, కల్పన తదితరులు బీఆర్ఎస్ పరకాల ఇన్‌చార్జ్ విజయ్‌చందర్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో ఆదివారం చేరారు. కార్యక్రమంలో పార్టీ సంగెం మండల అధ్యక్షుడు బుట్టి కుమారస్వామి, గీసుకొండ మండల అధ్యక్షుడు నిమ్మగడ్డ జాన్‌విక్రమ్, జిల్లా కార్యదర్శి మొలుగూరి శ్రీనివాస్, వీరయ్య, వెంకన్న, ముకుందం, కరుణాకర్, రాజు, కిశోర్‌కుమార్, బావత్ రాజన్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూలో..



నర్సంపేట : నియోజకవర్గంలోని టిప్పర్ డ్రైవర్లు సీఐటీయూలో ఆదివారం చేరగా వారికి ఆ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అనంతగిరి రవి కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం రవి మాట్లాడారు. ప్రైవేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్‌లో పని చేస్తున్న డ్రైవర్ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి లైసెన్స్‌తోపాటు ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని, 8 గంటల పనికి కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా అనంతగిరి రవి, అధ్యక్షుడిగా కుండె నర్సయ్య, ఉపాధ్యక్షులుగా తడుగుల సారంగం, ప్రధాన కార్యదర్శిగా మడత రవి, సహాయ కార్యదర్శిగా భాష్కల రాజు, కోశాధికారిగా భూక్య కిషన్, సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఎఫ్‌ఏ మృతి



వీరభద్ర (ఫైల్)

నెక్కొండ : మండల కేంద్రానికి చెందిన ఎఫ్‌ఏ రాపాక వీరభద్ర (47) హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి శనివారం రాత్రి మృతి చెందాడు. టీపీసీసీ సభ్యుడు సొంటిరెడ్డి రంజిత్‌రెడ్డి, నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేశ్‌యాదవ్, పీఏసీఎస్ చైర్మన్ రాము, సర్పంచ్ యమునారెడ్డి తదితరులు సానుభూతి వ్యక్తం చేశారు. మృతుడికి భార్య, ముగ్గురు పిల్లలున్నారు.

పరామర్శ



చెన్నారావుపేట : మండల కేంద్రానికి చెందిన జీపీ కార్మికుడు ధోని నారాయణ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాన్ని తోటి కార్మికులు ఆదివారం పరామర్శించారు. ఆ కుటుంబానికి క్వింటా బియ్యం అందించారు. కార్యక్రమంలో మంగ సాంబయ్య, కుసుమ సురేందర్, కుసుమ సురేశ్, భూక్య లింగ, సాధు శ్రీను, మేకల కృష్ణ, గొట్టె రమేశ్ పాల్గొన్నారు.

చెన్నారావుపేట : శ్రీ సిద్ధేశ్వరాలయంలో పూజలో పాల్గొన్న భక్తులు



గీసుకొండ : ఎలుకుర్తిలో పూజ చేస్తున్న భక్తులు



దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

సంగెం : మండల కేంద్రంలో శ్రీ గంగా భవానీ సమేత సంఘమేశ్వరస్వామి ఆలయంలో దేవి శరన్నవరాత్రులు ఆదివారం ప్రారంభమయ్యాయి. తొలి రోజు అర్చకుడు అప్పె నాగేంద్రస్వామి శైలపుత్రి రూపంలో అమ్మ వారి కళశ స్థాపన, మంటపారాధన, అగ్ని ప్రతిష్ఠ కుంకుమ పూజలను నిర్వహించారు. మండలంలోని కాట్రపల్లిలోని శ్రీసీతారామ చంద్రస్వామి ఆలయం ఎదుట ఏర్పాటు చేసిన మండపంలో బాలా త్రిపుర సుందరీ అలంకరణలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. పలువురు భక్తులు భవానీ మాత మాల వేసుకున్నారు.

గీసుకొండ : మండలంలోని ఎలుకుర్తి హవేలిలోని గొల్లవాడలో రైజింగ్ స్టార్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో దుర్గామాత నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. పురోహితుడు మోహన్ శర్మ బాలాత్రిపుర సుందరి అలంకారంతో అమ్మవారి పూజ కార్యక్రమాలు నిర్వహించారు.

దుగ్గొండి: మండలంలోని పలు గ్రామాల్లో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. నాచినపల్లి రామాలయం, మల్లంపల్లి బస్టాండ్ సెంటర్,



దుగ్గొండి: పూజ చేస్తున్న భక్తులు

తిమ్మంపేట మెయిన్ సెంటర్, తొగర్రాయి హనుమాన్ ఆలయం, దుగ్గొండి సెంటర్, లక్ష్మీపురం సెంటర్లలో దుర్గాదేవీ విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేశారు. కార్యక్రమంలో అర్చకులు యాదగిరి రమేష్‌మూర్తి, నాగేందర్‌స్వామి, భక్తులు శ్రీరామోజు శ్రీనివాస్, బొమ్మినేని శ్రీనివాసరెడ్డి, కొంరయ్య, మామిడాల మురళి, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు



సంగెం : పూజ చేస్తున్న భవానీ మాలధారులు

ప్రారంభమయ్యాయి. అమ్మవారు బాలాత్రిపుర సుందరి దేవీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. మొక్కులు చెల్లించుకున్నారు.

చెన్నారావుపేట : మండల కేంద్రంలోని శ్రీ సిద్ధేశ్వరాలయం, కోసవాడలో అమ్మవారు బాలా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

రాయపర్తి : బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి నాయకులు ఆదివారం క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ జినుగు అనిమిరెడ్డి, జెడ్పీటీసీ రంగు కుమార్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి పూస మధు, కాంచనపల్లి వనజారాణి, నయీం, గబ్బెట బాబు, ఉందాటి సతీశ్, జాజునాయక్, నర్సయ్య, రెంటాల గోవర్ధన్‌రెడ్డి, ఎలమంచ శ్రీనివాస్‌రెడ్డి, ఉస్మాన్, లేతాకుల యాదవరెడ్డి, రవీందర్‌రెడ్డి, ప్రసాద్, జగన్, చందునాయక్, సంకినేని ఎల్లస్వామి తదితరులు పాల్గొన్నారు.



రాయపర్తి : సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న నాయకులు

సంబురాలు

నల్లబెల్లి : బీఆర్ఎస్ మేనిఫెస్టోను ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఆ పార్టీ నాయకులు మండల కేంద్రంలో టపాసులు కాల్చి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు ఊడ్గుల ప్రవీణ్‌కుమార్ మాట్లాడారు. ప్రజాసంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ మేనిఫెస్టో ప్రకటించారని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు బానోత్ సారంగపాణి, కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, కొత్తపెల్లి కోటిలింగాచారి, చెట్టుపెల్లి మురళీధర్, పాలెపు రాజేశ్వర్‌రావు, నానబోయిన రాజారాం, డ్యాగల రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు వెంకటనర్సయ్య, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం టపాసులు పేల్చారు. కార్యక్రమంలో ఓడీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి, ఎంపీపీ ప్రకాశ్‌రావు పాల్గొన్నారు.

కొనసాగుతున్న 9వ జోనల్ క్రీడాపోటీలు



రాయపర్తి : మండల కేంద్రంలోని సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలలో నిర్వహిస్తున్న 9వ జోనల్ క్రీడలు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా ఆదివారం వాలీబాల్, కబడ్డీ, చెస్, లాంగ్‌జంప్, హైజంప్, జావెలిన్‌త్రో, షాట్‌పుట్, తదితర అంశాల్లో విద్యార్థినులు తలపడ్డారు. గెలుపొందిన విద్యార్థినులను ప్రిన్సిపాల్ ఉమామహేశ్వర్, డీసీఓ సమ్మయ్య అభినందించారు. విజేతలకు బహుమతులు అందజేస్తామని ప్రిన్సిపాల్ తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ దేవీప్రసాద్, పీడీలు, పీఈటీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

‘ఎమ్మెల్యేగా సుదర్శన్‌రెడ్డిని గెలిపించాలి’

దుగ్గొండి : నర్సంపేట ఎమ్మెల్యేగా పెద్ది సుదర్శన్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని బీఆర్ఎస్ నియోజకవర్గ యూత్ కన్వీనర్ శానబోయిన రాజ్‌కుమార్ కోరారు. మండలంలోని దేశాయిపల్లిలో ఆదివారం నిర్వహించిన యూత్ సమ్మేళనంలో ఆయన మాట్లాడారు. సుదర్శన్‌రెడ్డి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసినట్టు తెలిపారు. ప్రతీ ఇంటికి సంక్షేమ పథకాలు అందించిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పారు. సమావేశంలో నాయకులు కుడుతాల రాజీరు,



మాట్లాడుతున్న శానబోయిన రాజ్‌కుమార్

పాశం పోశాలు, మోర్తాల రాజు, చల్ల కిషన్, కందికొండ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆర్పీఐ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడిగా సాంబయ్య



నర్సంపేట : హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన రాష్ట్ర స్థాయి సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ కమిటీని ఎన్నుకున్నారు. పట్టణానికి చెందిన జన్ను సాంబయ్య రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడారు. రాష్ట్రంలో మతోన్మాద బీజేపీ, నియంత బీఆర్ఎస్ పార్టీలను ఓడించడమే లక్ష్యంగా పోటీ చేస్తూ ప్రచారం నిర్వహించాలని సూచించారు.

సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించండి

వర్ధన్నపేట : బీఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి చైతన్యవంతం చేయాలని ఆ పార్టీ బండౌతాపురం గ్రామ కమిటీ ఇన్‌చార్జ్ పూజారి రఘు కోరారు. మండలంలోని ఆ గ్రామంలో బూత్ కమిటీలను, ఇన్‌చార్జ్‌లను ఆదివారం నియమించారు. ఈ సందర్భంగా రఘు మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని, పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. గ్రామాల్లో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్ఎస్‌కే ఓటేసేలా కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ మరుపట్ల అరుణ సాయి



బూత్ కమిటీ సభ్యులు, ఇన్‌చార్జ్‌లతో రఘు

కుమార్, ఎంపీటీసీ మరుపట్ల సురేశ్, నాయకులు భిక్షపతి, ఉప్పలయ్య, వంశీ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ యూత్ అధ్యక్షుడిగా రాజు



రాయపర్తి : మండలంలోని శివరామపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ కమిటీ యూత్ అధ్యక్షుడిగా చెడుపాక రాజును ఆదివారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఎలక్షన్ కమిటీ చైర్మన్ నాగపురి భిక్షపతి మాట్లాడారు. కార్యక్రమంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు రావు రాజిరెడ్డి, పెండోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. తన ఎన్నికకు సహకరించిన నాయకులకు రాజు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తానని చెప్పారు.

దాడి చేసిన వారిని అరెస్ట్ చేయాలి

చెన్నారావుపేట : దివ్యాంగుడిపై దాడి చేసిన వారిని వెంటనే అరెస్ట్ చేయాలని వికలాంగుల జాయింట్ యాక్షన్ కమిటీ ఉమ్మడి జిల్లా కన్వీనర్ నల్లెల రాజయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఏఎస్సై లక్ష్మణ్‌మూర్తికి, ఏసీపీ కార్యాలయంలో ఆదివారం వినతిపత్రం అందించారు. అనంతరం కుమారస్వామిని పరామర్శించి మాట్లాడారు. కుమారస్వామిపై దాడి చేసిన అగ్రకులస్తులపై కేసు నమోదు చేసినా ఎందుకు అరెస్ట్ చేయలేదని ప్రశ్నించారు. అరెస్ట్ చేసి దివ్యాంగుడికి న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు దేవర రాజు, సయ్యద్ అసద్, బత్తిని రాజు, మందపురి అశోక్, శంకర్, రాజు, స్వామి, మంగ రమేశ్, మాదాసి సుధాకర్ పాల్గొన్నారు.

‘ఎన్నికల కోడ్ ఉల్లంఘన’

గీసుకొండ : పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సతీమణి జ్యోతి ఓటర్లను ప్రభావితం చేసేలా బతుకమ్మ బహుమతులను ఇచ్చి ఎన్నికల కోడ్ ఉల్లంఘించారని టీపీసీసీ జనరల్ సెక్రెటరీ, గీసుకొండ ఎంపీపీ భీమగాని సౌజన్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎలక్షన్ కోడ్ అమల్లో ఉన్న క్రమంలో డబ్బులు, పట్టు చీరలు పంపిణీ చేయడం నిబంధనలు ఉల్లంఘించడమేనని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం, ఎన్నికల కమిషన్ ఘటనపై సమగ్ర విచారణ చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

హక్కుల సాధనకు సంఘటితంగా ఉద్యమించండి

శాయంపేట : కళాకారులు హక్కుల సాధన కోసం సంఘటితంగా ఉద్యమించాలని కోలాట కళాకారుల సంఘం జిల్లా అధ్యక్షుడు పోలుసాని దేవేంద్రరావు కోరారు. మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన కోలాటా కళాకారుల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో కళాకారులు సమిష్టిగా ఉద్యమించి కేసుల పాలైనా బీఆర్ఎస్ ప్రభుత్వం తగిన గుర్తింపు ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ సాధనలో కళాకారుల పాత్ర క్రియాశీలకమైనప్పటికీ ప్రభుత్వం వారిని విస్మరిస్తోందని ఆందోళన వెలిబుచ్చారు. నిరుపేద కళాకారులకు ఇళ్ల స్థలాలు, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, హెల్త్ కార్డులు, రూ.10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై అవ



సమావేశంలో మాట్లాడుతున్న దేవేంద్రరావు

గాహన కార్యక్రమంలో కళాకారులను ప్రభుత్వం వినియోగించుకోవాలని కోరారు. కళాకారులకు తగిన గుర్తింపు ఇవ్వకుంటే రాబోయే రోజుల్లో ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కుడుమల కుమార్, మండల అధ్యక్షుడు చంద్రయ్య, కళాకారులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం



ఆర్థికసాయం అందిస్తున్న యూత్ సభ్యులు

చెన్నారావుపేట : మండలంలోని జల్లి గ్రామానికి చెందిన ఆర్ఎంపీ వైద్యుడు ఇరుకుల మార్కండేయ ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబానికి గణపతి యూత్ సభ్యులు ఆదివారం రూ.10 వేల సాయం అందించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని యూత్ సభ్యులు పరామర్శించారు. మార్కండేయ మృతి బాధాకరమన్నారు. అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో ఇండ్ల సునీల్, ఉపాధ్యక్షుడు తండ రమేశ్, కోశాధికారి వంగపండ్ల చిన్న రాజు, సభ్యులు మెండె విజేందర్, జంపాల భాస్కర్, మండల శంకర్, పిల్లల వీరన్న, గండె అభిలాష్, రమేశ్, వీరన్న, అశోక్, భరత్ పాల్గొన్నారు.

కార్యకర్తలను కాపాడుకుంటా

● మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

చెన్నారావుపేట : కాంగ్రెస్ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని ఏఐసీసీ సభ్యుడు, నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి తెలిపారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన బీజేపీ, బీఆర్ఎస్ శ్రేణులు బొంత సురేశ్, వనపర్తి శోభన్‌కుమార్, జిడ్డిబాబు, జిడ్డి ప్రవీణ్, పడిదం పవన్, గొడిశాల రాజు, గాదగోని విక్రమ్, మానిక్‌రెడ్డి, నాగరాజు, వినోద్, నవీన్, శివకోటి, వంశీ ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో ఆదివారం చేరారు. ఈ సందర్భంగా వారికి మాధవరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు.



పార్టీలో చేరిన వారితో మాధవరెడ్డి

కాంగ్రెస్ హయాంలోనే ప్రజలకు సుపరిపాలన అందిందని చెప్పారు. కార్యకర్తలకు, ప్రజలకు అందుబాటులో ఉంటానని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

‘దొంతి మాధవరెడ్డి గెలుపు ఖాయం’

నర్సంపేట : నర్సంపేట ఎమ్మెల్యేగా కాంగ్రెస్ తరఫున బరిలో నిలుస్తున్న దొంతి మాధవరెడ్డి గెలుపు ఖాయమని ఆ పార్టీ నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు తెలిపారు. ఆ పార్టీ అధిష్ఠానం తొలి జాబితాలో మాధవరెడ్డికి నర్సంపేట టికెట్ కేటాయించడంతో పట్టణంలో పట్టణ అధ్యక్షుడు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో ఆదివారం టపాసులు పేల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రవీందర్‌రావు మాట్లాడారు. పార్టీని, కార్యకర్తలను, ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకునే మాధవరెడ్డి గెలుస్తారని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, మాజీ ఎంపీపీ చింతల సాంబరెడ్డి, చెన్నారావుపేట, నల్లబెల్లి మండలాల అధ్యక్షులు భూక్య గోపాల్‌నాయక్, చిట్యాల తిరుపతిరెడ్డి, పట్టణ నాయకులు మోటం రవి పాల్గొన్నారు.

చెన్నారావుపేట : కాంగ్రెస్ అధిష్ఠానం తొలి జాబితాలో దొంతి మాధవరెడ్డి పేరు ఉండడంతో మండల కేంద్రంలో నాయకులు టపాసులు పేల్చి సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల ఉపాధ్యక్షుడు నన్నెబోయిన రమేశ్



నర్సంపేట : బాణసంచా పేల్చుతున్న నాయకులు

యాదవ్ మాట్లాడారు. ఎమ్మెల్యేగా మాధవరెడ్డి గెలుపు ఖాయమన్నారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు లక్క రాజు, లక్క విజేందర్, కోల విజయ్, జెట్టబోయిన భద్రయ్య, హంస భద్రయ్య, కుండె రవి, పిట్టల విజయ్, పుప్పాల శ్రీను, గుంజె రమేశ్, ముత్యం రాజు, తదితరులు పాల్గొన్నారు.

నెక్కొండ : మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు అశోక్, పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ, జిల్లా ఉపాధ్యక్షులు లావుడ్యా తిరుమల్, శివకుమార్, సుధాకర్‌రెడ్డి, సాయి, తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే నియోజకవర్గ అభివృద్ధి

నర్సంపేట : కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే నర్సంపేట నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందని మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్ స్పష్టం చేశారు. ఆ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్‌లో ఆదివారం ‘గడప గడపకు కాంగ్రెస్’ కార్యక్రమం చేపట్టి మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడారు. బీఆర్ఎస్ హయాంలో పట్టణంలో జరిగిన అభివృద్ధి శూన్యమని చెప్పారు. అనేక హామీలతో బీఆర్ఎస్ కౌన్సిలర్లు గెలిచి తదనంతరం విస్మరించారని తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలుస్తున్న దొంతి మాధవరెడ్డికి ఓటేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీసీ సెల్ ఉపాధ్యక్షుడు మెరుగు సాంబయ్య, పట్టణ ప్రధాన కార్యదర్శి మాదాసి రవి, మహిళా అధ్యక్షురాలు నూనె పద్మ, పట్టణ ఉపాధ్యక్షుడు వేముల సారంగంగౌడ్, పట్టణ కార్యదర్శి గొర్రె నవీన్, నాంపల్లి వెంకటేశ్వర్లుగౌడ్, డివిజన్ కమిటీల అధ్యక్షులు పెద్దపల్లి శ్రీనివాస్, కోయ శ్రీనివాస్, సంతోశ్, సీనియర్ నాయకుడు రతన్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

ఖానాపురం : మండలంలోని బుధరావుపేట, మంగళవారిపేట, తదితర గ్రామాల్లో కాంగ్రెస్ నాయకు



నర్సంపేట: ప్రచారం చేస్తున్న సాంబయ్య, తదితరులు

లు మేనిఫెస్టోలోని పథకాలను ప్రచారం చేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ పూల్‌సింగ్, గ్రామ కమిటీ అధ్యక్షుడు బొమ్మగాని నవీన్, బిక్కి మురళి, పాడుపుగంటి మధు, తదితరులు పాల్గొన్నారు.

వర్ధన్నపేట : మండలంలోని కుమ్మరిగూడెంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిరర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ నాయకులు ఎద్దు సత్యనారాయణ, పోశాల వెంకన్న మాట్లాడారు. బీఆర్ఎస్ పాలనతో ప్రజలు విసుగెత్తినట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే మంచి జరుగుతుందని ప్రజలకు భావిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు కుమారస్వామి, గడ్డం సమ్మయ్య, ఉప్పునూతుల రాములు, భూక్య మల్లు, లక్ష్మి, రవి, చిట్టిబాబు, శ్రీరాములు, రాజన్న, తదితరులు పాల్గొన్నారు.

మండల వాసికి డాక్టరేట్ ప్రదానం

వర్ధన్నపేట : మండలంలోని కడారిగూడెం గ్రామానికి చెందిన మామిడాల రవీందర్‌రెడ్డికి హైదరాబాద్‌లోని జేఎన్‌టీయూ అధికారులు పీహెచ్‌డీ ప్రదానం చేశారు. డాక్టర్ అపర్ణ, డాక్టర్ సోలోమోన్ సుందర్‌రాజ్ ఆధ్వర్యంలో ‘మల్టీ కాంపోనెంట్ వన్ పాట్ సింథసిస్ ఆఫ్ నోవెల్ డీ హైడ్రోపిరమిడిన్ డెరివేటివ్స్ ఆఫ్ పాసిబుల్ బయోలాజికల్ ఏజెంట్స్’ అంశంపై రవీందర్‌రెడ్డి చేసిన పరిశోధనలకు గాను ఆయన డాక్టరేట్ అందుకున్నారు. రవీందర్‌రెడ్డి సమాజానికి ఉపయోగపడే యాంటీ బ్యాక్టీరియల్ (యాంటీ ఆక్సిడెంట్స్ యాంటీ అల్సర్ అండ్ యాంటీ డయాబెటిక్) తదితరాలపై సుదీర్ఘ పరిశోధనలు చేశారు. 13 ఏళ్ల బోధన అనుభవం కలిగిన రవీందర్‌రెడ్డి ప్రముఖ అంతర్జాతీయ జర్నల్స్‌లో ఆరు ఆర్టికల్స్ పబ్లిష్ చేశారు. ఆయన కరీంనగర్‌లోని ఓ ప్రైవేట్ ఫార్మసీ కళాశాలలో అధ్యాపకుడిగా విధులు నిర్వహిస్తూ పీహెచ్‌డీ చేసి డాక్టరేట్ సాధించడంతో సర్పంచ్ మంద సతీశ్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలు ఆయన్ను ఆదివారం శాలువాలు, పూలమాలలతో సన్మానించారు.

ఏపీజే కలాం జయంతి వేడుకలు

నర్సంపేట రూరల్ : మండలంలోని మహేశ్వరం గ్రామంలోని శివాని పబ్లిక్ స్కూల్‌లో డాక్టర్ ఏపీజే కలాం జయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. కలాం చిత్రపటానికి స్కూల్ యాజమాన్యం పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించింది. ఈ సందర్భంగా ‘కలాం జీవితం–సందేశం’పై ముఖ్యవక్తగా లీడ్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కాసుల రవికుమార్ హాజరై మాట్లాడారు. దేశానికి కలాం అందించిన సేవలను కొనియాడారు. విద్యార్థులు కలాం జీవిత చరిత్రను అధ్యయనం చేయాలని సూచించారు. కలాం జీవితాన్ని దేవానికి అంకితం చేసిన మహనీయుడని కీర్తించారు. కలాం స్ఫూర్తితో విద్యార్థులు చదువుల్లో రాణించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, గ్లోబల్ స్కూళ్ల డైరెక్టర్ కంభంపాటి ప్రతాప్, రామకృష్ణ, బాలాజీ సాయి విశ్వనాథ్, దేవేందర్, కిరణ్, ప్రిన్సిపాల్ మొలుగూరి సురేందర్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



కలాం చిత్రపటానికి పూలమాల వేస్తున్న రవికుమార్, తదితరులు